# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

### రైతుమహాసభ

రైతుకాంగ్రెస్, అగ్రికల్చర్ ఛేంబర్, వీరిరువురి సంయుక్త యాజమాన్యాన జిల్లారైతు మహాసభ 27-3-49 తేది సా॥ 5 గం॥ లకు పురమందిరమున జరుగును. ప్రొఫెసర్ రంగా, మున్నగు విషయములగూర్చి చర్చింతురు.

### సంజీవప్పనాయుడుగారు

హైదా కాలీల హాస్టల్కు తిలువూరులో 1 1/2 యకరా భూమిన్నీ, పాఠశాల, ప్రసూతిశాల తన పేరుతో కట్టించియిచ్చుటకు వాగ్దానము చేసినాడట. నిన్న మొన్న నే రావూరు మిడిల్ స్కూలుకొక గది, శ్రీ కస్తూరిదేవి విద్యాలయమున సుమారు 6 వేల కొక గది నిర్మించుటకు తోడ్పడియున్నారు. వీరి ఔదార్యానికి ధన్యవాదాలు.

### నేషనల్ సేవింగ్సువారము

నేషనల్ సేవింగ్సు కార్యక్రమానికి జిల్లా ఆర్గనైజర్లు ఏర్పరచిరి. మార్చి 20 నుండి 26 వరకు నేషనల్ సేవింగ్సువారము జరుపబడును.

20 తేది సా॥ స్టోన్‌హౌసుపేట హైస్కూలులో సభ, 22 తేది కాలేజీ మైదానమున ఉత్సవము, 26 సా॥ పురమందిరమున కలెక్టరు అధ్యక్షతన సభ, మున్నగు కార్యక్రమములు గమనార్హములు.

### బావిలోబడి మరణించుట

నెల్లూరు పొగతోటలో తెంబూర్పూరు వెంకటసుబ్బయ్య కుమార్తె 17 తేది ఉ॥ నీళ్లుచేదుతూ బావిలోపడి మరణించెను.

### థర్మల్ స్టేషన్

ఇది నిల్చిపోయిందని ఒక దుష్ప్రచారం—అధికారులయిండ్లు సుమారు 3 లక్షలు. వీనికి గత 22 తేది టెండరులిచ్చారు. యస్. సి. షెడ్ 30 వేలు, వాటర్ కూలింగ్ పాండ్సు సుమారు 80 వేలు. వీటికి గత 15 తేదిన టెండరులిచ్చారు. చాలామంది టెండరువేశారు. కథ యీవిధంగాసాగుతుంటే నిల్చిపోయిందనే ప్రచారంవల్ల ఏంలాభంచెప్పండి!

### బస్‌ప్రమాదం

15 తేది నెల్లూరునుండి వెంకటగిరికి పోతుండిన బస్‌లో ముందుప్రక్కకూర్చొని వికటంలో కొమ్మ చెటూరువద్ద దంపు బలరామిరెడ్డి (గోటంపేట) బస్‌క్రిందబడి మరణించెను.

### దొంగ

గత 24 తేది స్టోన్‌హౌసుపేట పోలిశెట్టి శేషయ్యకొట్లో చోరీపోయిన గుడ్డలు వగైరాలు సైదా యిమాం యిలాహా అల్లూరు, సింగపేటలో 3 వేలదాకా దొరికినవి. ఇద్దర్ని అరెస్టుచేశారు.

### పెన్నారు బ్రిడ్జి

ఇంతై, అంతై, కడ్డకో గుమ్మడికాయంత అయిందట. 26 లక్షలు బ్రిడ్జి ఎస్టిమేటను. కేంద్రో శాంక్షన్కోసం పోతున్నది. 1949 లో పని ఉపక్రమిస్తారు. — కొరవ 2-వ పేజీలో.—

## జిల్లాబోర్డులు వస్తున్నవి

జిల్లాబోర్డుఎన్నికలు అక్టోబరులోపల జరుపునట్లు ప్రభుత్వం తీర్మానించిందట. అభ్యర్ధులారా! బాజా భజంత్రీలతో సిద్ధంకండి.


మహాత్మాపిక్చర్సు (నెల్లూరు)వారి

రసవత్తరమైన

తెలుగు

జానపదచిత్రం

★

మంజరి

దర్శకత్వం

వై. వి. రావు

★

పాటలు : మాటలు

కవితాకళానిధి బలిజేపల్లి

మిగత వివరాలు జమీన్‌రైతు ఉగాదిసంచికలో చూడండి.

నెల్లూరు మణిటాకీస్‌లో - 19-3-49 నుండి 2-వ వారం

శోభనాచలవారి మహోన్నతమైన

తెలుగు చిత్రము

కీలుగుఱ్ఱం

దర్శకుడు

మీర్జాపూర్ మహారాజా

కథ

తాపీ ధర్మారావు

కళ

టి. వి. యస్. శర్మ

★

నటకులు

అంజలీదేవి

నాగేశ్వరరావు

బాలామణి

జూనియర్ లక్ష్మీరాజ్యం

హాస్యనటకులు

రేలంగి – కనకం

★

హాలులో మిషనరి క్రొత్తగా అమర్చబడినది. ఎ-1 ల్యాంప్సింగ్ సౌండు స్పీకరు అమర్చబడినది. గాల్కాని పర్మీచరు క్రొత్తగా ఏర్పాటుబడినది. ప్లాస్టిక్ సిల్వరుస్క్రీను ఏర్పాటుచేయబడినది. ఇదంతా కీలుగుఱ్ఱంతోనే ప్రారంభం. అంతా క్రొత్త – క్రొత్తలో హాయి – హాయిలో ఆనందం.

